వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 130 శనివారం | 18 నవంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5


7లో..

## ఉద్యమాల గడ్డ నా అడ్డా.. ప్రజలే నాబలం, బలగం

- పరకాలలో కాషాయ జెండా రెపరెపలాడటం ఖాయం
- చల్లా ఓటమితోనే ఇక్కడ అభివృద్ధి సాధ్యం
- బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులను తరిమికొట్టాలి
- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాదరావు



# రొడ్డ కొట్టుడే..

## పసలేని కేసీఆర్ ప్రసంగం

### రోజూ వినలేక విసుగెత్తుతున్న జనం

### ఎక్కడ ప్రసంగించినా అవే డైలాగులు

### కాంగ్రెస్ నేతలపైనే విమర్శలు | కరెంటు, ధరణి చుట్టే ప్రసంగాలు

ఉద్యమ నేతగా ఉన్న సమయంలో కె.చంద్రశేఖర్ రావు ప్రసంగం వినేందుకు జనం ఎగబడేవారు. ఎక్కడ సమావేశం ఏర్పాటు చేసినా చిన్నా, పెద్దా తేడా లేకుండా స్వచ్ఛందంగా అన్ని వర్గాల వారు వేలాదిగా తరలి వచ్చి ఆయన ప్రసంగాన్ని ఆసక్తిగా వినేవారు. ఆయన వేసే చలోక్తులు, పదజాలాన్ని నిశితంగా పరిశీలించేవారు. ఆయన మాట్లాడే తెలంగాణ యాస, భాష అందరినీ ఆకట్టుకునేది. ఆయన ప్రసంగాలు మళ్లీ, మళ్లీ వినాలనిపించేలా ఉండేవి. గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ముఖ్యమంత్రి హోదాలో ఆయన చేసిన ప్రసంగాలు కూడా ఎంతో కొంత ప్రజలను ఆకట్టుకున్నాయి. ఇదంతా గతం. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గత వారం పదిరోజులుగా కేసీఆర్ చేస్తున్న ప్రసంగాలు రొడ్డ కొట్టుడుగా మారాయి. ఆయన ప్రసంగంలో ఏ మాత్రం వాడి, వేడి కనిపించడంలేదు. ఏ సమావేశం చూసినా ఏమున్నది గర్వకారణం అన్నట్లుగా ఆయన ప్రసంగాలు సాగుతున్నాయి. రోజూ వినలేక జనం విసుగెత్తిపోతున్నారు. - వరంగల్ వాయిస్ ప్రతినిధి

వివరాలు 2లో..


2లో

## ప్రచారంలో దూకుడు పెంచిన మంత్రి ఎర్రబెల్లి

- రోజురోజుకు పెరుగుతున్న ప్రజల మద్దతు
- తరలివస్తున్న మహిళలు, వృద్ధులు


8లో..

## రూ.1000 కోట్లతో ఎంజీఎం అభివృద్ధి చేస్తాం

### మిగులు రాష్ట్రాన్ని దివాళా తీయించారు

- విద్య, వైద్య రంగాలు కుదేలయ్యాయి
- బీఆర్ ఎస్ అంటేనే అవినీతి, కుటుంబ పార్టీ
- కారు స్టీరింగ్ ఒవైసీ చేతిలో..
- కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా

## కాంగ్రెస్, బీజేపీని నమ్మి గోసపడదామా..

- కేసీఆర్‌కి ఓటేసి సుఖపడదామా..
- తూర్పు అభివృద్ధే నా మొదటి ఎజెండా
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్


8లో

# రొడ్డ కొట్టుడే..

# పసలేని కేసీఆర్ ప్రసంగం

**రోజూ వినలేక విసుగెత్తుతున్న జనం**

**ఎక్కడ ప్రసంగించినా అవే డైలాగులు**

**కాంగ్రెస్ నేతలపైనే విమర్శలు**

**కరెంటు, ధరణి చుట్టే ప్రసంగాలు**



**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** పాడిందే పాడురా..పాసుపండ్ల దాసురా అన్నట్లుగా కేసీఆర్ ప్రసంగాలు సాగుతున్నాయి. గతంలో మాదిరిగా ఆయన ప్రసంగంలో వాడి, వేడి అందరినీ ఆకట్టుకునేలా ఆయన ప్రసంగాలు సాగడం లేదు. ప్రతి రోజూ రొడ్డ కొట్టుడే అన్నట్లుగా ఆయన ప్రసంగాలు సాగుతున్నాయి. ధరణి కావాలన్నోళ్లు చేతులెత్తాలి..ధరణిని వ్యతిరేకించేవారిని బంగాళాఖాతంలో కలుపాలి..రైతు బంధు కావాలన్నోళ్లు చేతులెత్తాలి అంటూ సాగుతున్న ఆయన ప్రసంగంతో జనం విసిగెత్తిపోతున్నారు. కరెంటు, ధరణి చుట్టే ఆయన ప్రసంగాలు సాగడం, కాంగ్రెస్ నేతలపైనే విమర్శలు చేయడం మినహా కేసీఆర్ ప్రసంగంలో కొత్తదనమంటూ ఏమీ ఉండడంలేదు. సంక్షేమం అంటూ చావకొడుతున్న యువత, నిరుద్యోగుల విషయంలో ఒక్క ముక్క కూడా మాట్లాడకపోవడంపై నిరుద్యోగులు మండి పడుతున్నారు. 90 వేల ఉద్యోగాలు, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ అంటూ అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చిన కేసీఆర్ వాటిని అటకెక్కించడంపై మండిపడుతున్నారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం ద్వారా కేసీఆర్ తాను తీసుకున్న గోతిలో ఆయనే పడుతున్నాడంటూ విమర్శిస్తున్నారు. ఇప్పుడు ఆయన ప్రసంగాలు అంటేనే యువత చీకొట్టే పరిస్థితిని తెచ్చుకున్నారు. కేవలం ప్రచార ఆర్భాటాల ద్వారా తిరిగి అధికారంలోకి వచ్చేందుకు చేస్తున్న కేసీఆర్ ఎత్తుగడలను యువత ముక్త కంఠంతో వ్యతిరేకిస్తోంది.

## మాయ మాటలు..

ఇస్తాంబుల్, డల్లాస్ చేస్తానంటూ ఆర్భాటంగా ప్రకటించిన కేసీఆర్ ఎక్కడ కూడా వాటి ఊసే ఎత్తడం లేదు.  బంగారు తెలంగాణ కేవలం నినాదంగానే మిగిలింది. బంగారు తెలంగాణ అన్నప్పుడల్లా సామాన్యులు ముక్కువిరీద వేలేసుకుని చూస్తున్నారు. మాయ మాటలు, మభ్య పెట్టడమే లక్ష్యంగా పాలన సాగుతోంది తప్ప మార్పు కానరావడం లేదు. ప్రభుత్వ పనితీరు మెరుగుపరచడంలో, అవినీతికి దూరంగా ఉండడంలో కేసీఆర్ నాయకత్వం విఫలం అయిందన్న ప్రచారం సాగుతోంది. ప్రతి ఏడు మూడు శాతం ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేస్తున్నా ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదు. కానీ లక్షన్నర ఉద్యోగాల భర్తీ చేశామంటూ గోబెల్స్ ప్రచారం చేయడాన్ని నిరుద్యోగ యువత జీర్ణించుకోలేక పోతోంది. ఇకపోతే పబ్లిక్ సర్వీస్ కమిషన్ వ్యవహారంలో డొంకతిరుగుడు సమాధానాలతో నిరుద్యోగులను నిండా ముంచారు.

## ఆత్మాభిమానం ఎక్కువ..

తెలంగాణ రక్తంలో ఆత్మాభిమానం అన్నది చాలా ఎక్కువపాళ్లు ఉంటుంది. దేన్నయినా సహిస్తారు కానీ.. ఆత్మాభిమానం దెబ్బతింటే సహించరు. తెలంగాణ ఉద్యమానికి అదే పునాది. అదే ఇప్పుడు ప్రధాన ప్రచారాంశంగా మారుతోంది. ఆత్మగౌరవ నినాదం ప్రధానంగా ముందుకు వస్తోంది. కేసీఆర్ ఎన్ని అభివృద్ది పనులు చేసినా కుటుంబ పాలన, అహంకారం అన్నవి ప్రజల్లో చర్చగా మారాయి. కేసీఆర్ చేస్తున్న సంక్షేమపథకాలు ఆయన ఇంట్లోనుంచి డబ్బు ఖర్చు పెట్టి చేస్తున్నవి కాదన్న అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది. దీనికితోడు అప్పులు తెచ్చి అభివృద్ది పేరుతో దుబారా చేస్తున్నారన్న భావన ఉంది. కాళేశ్వరం లక్ష్యం నెరవేరలేదు. ఇలా చెప్పుకుంటూ పోతే నిరుద్యోగుల సమస్య తీవ్రంగా ఉంది. ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ ప్రజల కష్టాలు తీరకపోగా మరింత పెరిగాయి. యువతకు ఉపాధి దొరకడం కష్టంగా మారింది.  ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్య నిర్లక్ష్యానికి గురికావడంతో స్కూళ్లు మూతపడ్డాయి. ఓ రకంగా చెప్పాలంటే మూతపడేశారు. విశ్వవిద్యాలయాలకు నిధులు లేవు. చదువు చెప్పే ఆచార్యులు లేరు. సర్కారు  ప్రైవేటు విద్యను ప్రోత్సహిస్తున్నది. ప్రభుత్వ వైద్యం కూడా అధ్వానంగా మారడంతో ప్రైవేటు ఆసుపత్రుల్లో దోపిడీ విపరీతంగా పెరిగింది. ప్రైవేట్ స్కూళ్లు కావచ్చు.. ఆస్పత్రులు కావచ్చు .. వాటి విరీద సర్కారు నియంత్రణ లేదు. చెరువుల ఆక్రమణలు పెరిగాయి. మిషన్ కాకతీయ పేరు చెప్పి కోట్లు వృథా చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఛోటా మోటా లీడర్ల భూ ఆక్రమణలు, దందాలకు అంతే లేకుండా పోయింది. మిషన్ కాకతీయ అధికార పార్టీ ఎమ్మెల్యేలకు ఆదాయ వనరుగా మారగా భూకబ్జాలకు దగ్గర దారిగా మారింది. రియల్ ఎస్టేట్ విరీద ప్రభుత్వ పెద్దల దృష్టి ఉండడంతో  సామాన్యుల భూములు చేతులు మారుతున్నాయి. భూమిలేని పేదల సంఖ్య రాష్ట్రంలో పెరుగుతున్నది. భూమిని నమ్ముకున్న వారిని మోసం చేస్తున్న ఈ ప్రభుత్వం ఉమ్మడి ఆస్తులుగా భావించే భూములను ప్రైవేటు పరం చేస్తున్నది. మైనింగ్ పేరిట గుట్టలు నామరూపాలు లేకుండా పోతున్నాయి. ఉపాధి లేకపోవడంతో ముఖ్యంగా పట్టణాలకు వలసలు పెరిగాయి.



## పేరుకే కొత్త జిల్లాలు..

జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్లు పెరిగినా..ఒక సాధారణ పౌరుడికి కావాల్సిన సేవలు అందించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమవుతోంది. క్షేత్రస్థాయిలో గతంలో ఎప్పుడూ లేనంతగా అవినీతి పెరిగింది. లంచం లేనిదే ఏ పనీ కావడం లేదు. ధరణి పేరుతో జరుగుతున్న దోపిడీలో ఎంతో మంది రైతులు సర్వం కోల్పోయి బజారున పడుతున్నారు. ఇప్పటికి వేలాదిమంది రైతులు జిల్లా కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసేవారు కరువయ్యారు. కనీసం చెప్పేవారు కూడా లేరు. తెలంగాణలో కొత్తగా 60 దాక మండలాలు ఏర్పడడంతో మొత్తం మండలాల సంఖ్య 620కి చేరుకుంది. కానీ, మండల ఆఫీసులకు భవనాలు లేవు. ఆఫీసులు ఉన్నా ఉద్యోగులు లేరు. ఉద్యోగులు ఉన్నా వారికి తగిన పని లేదు. పథకాల అమలు ఎమ్మెల్యేలే నిర్ణయిస్తుంటే ఇక ఉద్యోగులు చేసేది ఏవిరీ ఉండదు. కొత్తగా జిల్లాలు ఏర్పాటు అయినా జిల్లా స్థాయి అధికారులు అన్ని శాఖల్లో లేరు. ప్రజలతో నేరుగా పని చేయాల్సిన రెవెన్యూ, వ్యవసాయం, విద్య, వైద్య శాఖల పరిస్థితి మరింత ఘోరంగా ఉన్నది. ఇదివరకు జిల్లా కలెక్టరు కేంద్రంగా ప్రభుత్వ పాలన ప్రజలకు అందుబాటులో ఉండేది. సామాన్యులకు ప్రభుత్వ ఆఫీసులు దూరం అయ్యాయి. పాలనలో పారదర్శకత లోపించింది. పథకాలలో లబ్ధిదారుల ఎంపికలో అనుసరించిన విధానాలు కూడా పారదర్శకంగా లేవు. ప్రజలకు దూరంగా తెలంగాణ ప్రభుత్వ పాలన ఉండడం అన్నది గతంలో ఎప్పుడూ జరగలేదు.  ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వ పాలన అందిస్తే ఇవన్నీ చర్చకు వచ్చేవి కావు. అందుకే కేసీఆర్ ఏం చేశారన్నదానికన్నా.. కేసీఆర్ పాలనలో అవినీతి, అహంకార పూరిత నిర్ణయాలే ప్రధాన చర్చనీయాంశంగా మారాయి. వీటినే కాంగ్రెస్ తమకు అనుకూలంగా మార్చుకుని ప్రచారంలో దూసుకు పోతోంది. అయితే ప్రజలు ఎవరిని ఆదరిస్తారన్నది 30న జరిగే ఎన్నికల తరవాత వచ్చే ఫలితాలను బట్టి తెలుసుకోవచ్చు.

# ప్రచారంలో దూకుడు పెంచిన మంత్రి ఎర్రబెల్లి

**రోజురోజుకు పెరుగుతున్న ప్రజల మద్దతు**

**తరలివస్తున్న మహిళలు, వృద్ధులు**

**వరంగల్ వాయిస్, తొర్రూరు :** ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి ,గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి, పాలకుర్తి బీఆర్ ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రచారంలో దూకుడు పెంచారు. శనివారం తొర్రూరు మండలంలోని పలు గ్రామాల్లో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. తొర్రూరు మండలం గుడిబండ తండాలో మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ.. తాను చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, గత ఎలక్షన్ల కంటే ఈసారి మెజారిటీ ఎక్కువగా ఇవ్వాలని కోరారు. గతంలో గుడిబండ తండా ఎలా ఉండేదో మనకి తెలుసన్నారు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన తర్వాత మన నిధులు మనం వాడుకొని ఎంత అభివృద్ధి చెందామో చూడాలన్నారు. తొర్రూరులో కేసీఆర్ సభను విజయవంతం చేసుకున్నాం అన్నారు. ఆసభలో మన నియోజకవర్గానికి 10,000 ఇండ్లు మంజూరు చేస్తానని మన ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే బాధ్యత నాది అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేసేలా రైతుబంధు, దళిత బంధు, బీసీ బంధు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, కంటి వెలుగు, రైతులు పండించిన పంటకు మద్దతు ధర ఇలా చెప్పుకుంటూ పోతే గతంలో గాని, ఇతర రాష్ట్రాల్లో గాని అసలే లేనటువంటి పథకాలు చాలా ఇచ్చుకున్నా మన్నారు. కష్టకాలంలో మీ వెంట ఉన్న దయన్నను కాపాడుతారా లేదంటే ఈరోజు అమెరికా నుంచి సూట్ కేసుల్లో డబ్బులు తెచ్చుకొని ఓట్లు కొనాలనీ చూస్తున్న కాంగ్రెస్ వాళ్ళని కాపాడతారా మీరే ఆలోచించుకోవాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఓటర్లుకు సూచించారు.

## మద్దతు తెలిపిన యువజన నాయకులు..

**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** దేవరుప్పుల మండలకేంద్రంలోని దేవరుప్పుల గ్రామంలో యాదవ సంఘం యువజన నాయకులు, పాలకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు మద్దతుగా నిలిచారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఆ పార్టీకి అండగా నిలుస్తున్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు యువత కృషి చెయులన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు లొడంగి వెంకన్న, నాయకులు నీలరాపు వెంకన్న, తోటకూరి రామచంద్రు, ఉప సర్పంచ్ ధశరథ, క్రిష్టయ్య, శీల తిరుమలేష్, పీఏసీఎస్ డైరెక్టర్ నీలరాపు వేణు, జక్కుల గంగరాజు, కుమార్, మహేష్, ప్రకాశ్, కాసాని ఎర్రయ్య, తోటకూరి వెంకన్న, అశోక్, యువజన నాయకుల తదితరులు పాల్గొన్నారు.





# బీఆర్ఎస్ పార్టీకి పతనం తప్పదు

## పద్మశాలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిప్ప అశోక్



**వరంగల్ వాయిస్, ఏటూరు నాగారం :** తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీని ములుగు జిల్లాలో తన భుజ స్కందాల మీద వేసుకొని పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేసిన స్వర్గీయ జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ ను విస్మరించిన బీఆర్ఎస్ పార్టీకి పద్మశాలీలు తగిన గుణపాఠం చెప్పాలని పద్మశాలీల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిప్ప అశోక్ బీఆర్ఎస్ పార్టీ నాయకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీని గద్దె దించడమే లక్ష్యంగా పద్మశాలీలందరూ ఐక్యంగా కంకణబద్ధులై పనిచేయాలని కోరారు. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి గుండెకాయ లాగా ఉన్న జగదీష్ చనిపోయి నాలుగు నెలలు గడవకముందే బీఆర్ఎస్ పార్టీ జగదీష్ ను విస్మరించిందని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఎక్కడ కూడా ఏ రోజు కూడా జగదీష్ ప్రస్తావన తీసుకురాకపోవడం చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జగదీష్ చనిపోయినప్పుడు ఎంతోమంది మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, కేటీఆర్, హరీష్ రావు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. జగదీష్ ను గుర్తించి ఆయన అంతక్రియలు అధికారికంగా జరపకపోవడం చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు. జగదీష్ అభిమానులు, పద్మశాలి సంఘం నాయకులు బీఆర్ఎస్ నాయకుల తీరుపై తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మల్లంపల్లిలో జగదీష్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, మండలానికి ఆయన పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. పద్మశాలీలను విమర్శించే ఏ రాజకీయ పార్టీలకైనా తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ బీసీలకు, పద్మశాలీలకు ఎక్కడ కూడా టికెట్లు కేటాయించలేదని మరోసారి గుర్తు చేశారు. రాజకీయంగా వారి పబ్బం గడుపుకోవడం కోసం పద్మశాలీలను ఓటు బ్యాంకుగా పావులుగా వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు కందగట్ల వేణు, కిషోర్ కుమార్, రాధిక, లోటపెట్టల రాజేష్, శ్రీను, సర్వేశ్వర రావు, ఇర్శవడ్ల పూర్ణ చందర్, చిదురాల గంగాధర్, రాము, కృష్ణ, భట్టు గోపి, వెల్దంటి సమ్మయ్య, చెన్న ప్రశాంత్, బూర వెంకన్న, చామంతి కిషోర్ పాల్గొన్నారు.

# చల్లా ధర్మారెడ్డిని గెలిపించాలి

## ఎమ్మెల్యే సతీమణి జ్యోతి



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** పరకాల నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో చల్లా జ్యోతి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా జ్యోతి మాట్లాడుతూ ప్రజల వెన్నంటే ఉంటూ.. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, పరకాల నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుస్తూ, రాష్ట్రంలో ఎన్ని సంక్షేమ పథకాలు ఉన్న వాటన్నింటినీ గ్రామాలలో ప్రజలకు అందిస్తూ, అహర్నిశలు కష్టపడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న ధర్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో ప్రజలు గెలిపించాలని కోరారు. ఇప్పుడు నిల్చున్న అభ్యర్థులకు వాడల పేర్లు గానీ, గ్రామాల పేర్లు గానీ తెలియని, అలాంటి వారు ఎలా గెలుస్తారని జ్యోతి ప్రశ్నించారు. గ్రామాల ప్రజలు చల్లా జ్యోతికి ఘనంగా మంగళరతులతో స్వాగతం పలికారు. యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పాపని రవీందర్, వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్, వంగాల భవన్, ప్రవీణ్ రెడ్డి, భాష బోయిన సాగర్, పొగాకుల సంతోష్ గౌడ్, డాక్టర్ పైడి, మహిళా కార్యకర్తలు పావని, రూప, సరూప, ఉమాదేవి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌ను ఆదరించాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నన్నపనేని నరేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని 22వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మావురపు గీతా విజయభాస్కర్ రెడ్డి ప్రజలను కోరారు. శనివారం డివిజన్ కార్పొరేటర్ బసవరాజ్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో బూత్ 22వ డివిజన్ లోని 1,2,13,14,15,16,17,34,35 లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కంచర్ల శివ, బూత్ ఇంచార్జులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నన్నపునేని గెలుపునకు కదిలిన గులాబీ సైన్యం



**వరంగల్ వాయిస్, తూర్పు కోట:** వరంగల్ తూర్పు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ గెలుపు కోసం 37వ డివిజన్ లో శనివారం ఇంటింటి ప్రచార కార్యక్రమం జోరుగా సాగింది. ప్రజలందరిని కలుస్తూ కారుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. తూర్పకోట, ముదిరాజ్ వాడ, బతుకమ్మ బండ, మంచిల్ల బావి, పడమర కోట ఎరుకల వాడ, దళిత వాడ, మైనార్టీ వాడ, బుడిగా జంగాల కాలనీ, గిరిప్రసాద్ మొదలగు ప్రాంతాలలో 11బూత్ లలో ప్రచారం చేశారు. ఈ సందర్బంగా కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్, మాజీ కార్పొరేటర్ బిల్లా కవిత శ్రీకాంత్ లు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు తెచ్చిందన్నారు. నన్నపునేని నరేందర్ ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు విజయ్, ఇంచార్జి బిళ్ల రవి, సీనియర్ నాయకులు బోలుగొడ్డు శ్రీనివాస్, రాంబాబు, ఉమేష్, వాసుదేవ్, కర్ణాకర్, శ్రీధర్ రెడ్డి, మురళి, ఉల్ఫాత్, అభిషేక్, శ్రావణ్, సుధాకర్, ఎల్లయ్య,నవీన్, మోహిస్, రాజారం, ఫెరోజ్ రమాదేవి, శోభా, సరిత, ధర్మరాజు, సోమశేఖర్, అమర్ లతో పాటు 100 ఓట్ల ఇంచార్జ్ లు, ప్రజలు పాల్గొన్నారు.

# గడపగడపకు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గడపగడపకు సోనియా గాంధీ ప్రకటించిన ఆరు పథకాలను ప్రచారం చేస్తూ స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గాదె మహేందర్ రెడ్డి, మేకల నరేందర్, రఘునాథపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, ఎంపీటీసీ పేర్నె ఉషా రవి, రఘునాథపల్లి మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ఇబ్రహీం పాష, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నీలం యువరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మినుముల వెంకటరెడ్డి, మినుముల యాదవ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కడారి రవి, పాష, రంగు రాజు, గుండె వెంకటయ్య, దినేష్ ఎడ్ల అజయ్, అభినవ్, శాగ శ్రీనివాస్, షాడ కుమార్, కడారి ఐల మల్లేష్, కడారి ఐలయ్య, కడారి అఖిల్, సింగారపు యాదగిరి, కొయ్యడి ఇస్తారి, కడారి ఆంజనేయులు, కడారి ఆంజనేయులు, బొట్ల చంద్రయ్య, ఆరూరి గాలయ్య, షాగా మహేష్ ఖలేజా, నీలంలడ్డు కుమార్, కడారి కుమార్, గొల్లూరి సంపత్, వాతల మనోజ్, నాలికపల్లి గణేష్, తిప్పారపు సాయికిరణ్, ఆదిత్య, కనుకుంట్ల సుమన్, గ్యార కార్తీక్, వాతల సందీప్, ఊరేగి ఉదయ్, చింతా మహేందర్, భామండ్ల పెల్లి మనోజ్, బిర్రు సాయికిరణ్, బిర్రు శశికిరణ్, గొల్లూరి రాజు, కనకం, నితిన్, బిర్రు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే తెలంగాణ భవిష్యత్తు

## పోకల శివకుమార్ గుప్తా



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మరోసారి భారత రాష్ట్ర సమితి అధికారంలోకి వస్తేనే తెలంగాణకు భవిష్యత్తు ఉంటదని స్టేషన్ ఘన్ పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు ఖాయమని జనగామ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోకల శివకుమార్ గుప్తా, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ భాష్మియాలు ధీమా వ్యక్తం చేశారు. శనివారం రఘునాథ్ పల్లి మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో పెద్ద ఎత్తున మహిళలు ప్రచారంతో హోరెత్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటేసి మరోసారి మోసపోవద్దని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి గెలుపే లక్ష్యంగా ప్రతి గ్రామంలో కార్యకర్తలు పనిచేస్తున్నామని వివరించారు. ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎన్నికల్లో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. మచ్చలేని మహానాయకుడు కడియం శ్రీహరి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు మల్కాపురం అన్వేష్ గౌడ్, కరిమికొండ నాగరాజు నేత, మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

## రేవూరి ప్రకాష్ రెడ్డి

**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పరకాల కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం ప్రచారంలో భాగంగా ఆత్మకూరు మండలం గూడెంపాడు, మల్కపేటతో పాటు పలు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో అధికారంలోకి వస్తుందని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని, వాళ్లు చెప్పే మాటలు ఒకటి, చేసే పని మరొక విధంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో పదేళ్లలో నిరుద్యోగులు పెరిగిపోయారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి కంటే అవినీతి ఎక్కువైందని ఆరోపించారు. ఇక్కడ ఎమ్మెల్యే కాంట్రాక్టు పనుల మీద చూపిన శ్రద్ధ అభివృద్ధి పనుల మీద చూపలేదని ఎద్దేవా చేశారు. తన ఆస్తులు కాపాడుకోవడానికి ఎమ్మెల్యే పదవి అవసరమని, ప్రజల అవసరం తీర్చడానికి కాదని విమర్శించారు. అగ్రంపాడు గ్రామం నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ప్రకాష్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆత్మకూర్ మండల పార్టీ అధ్యక్షుడు కమలాకర్, మాజీ ఎంపీపీ బీరం సుధాకర్ రెడ్డి, ఆత్మకూర్ సర్పంచ్ పర్వతగిరి రాజు, మండల నాయకులు పరికరాల వాసు, బోరిగం స్వామి, మండల నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌ను వీడిన సీనియర్ నాయకులు..

**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని కంఠాత్మకూర్, నడికూడ గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి నడికూడ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో వాంకె రాజు, మాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎండిగా రాజేశ్వరరావు, వార్డు మెంబర్ చింతలపల్లి రవీందర్రావు, దుప్పటి ఐలయ్య, జీలా కుమారస్వామి, పరకాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. వారికీ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భోగం కమల, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అప్పం కుమారస్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ మెజారిటీతో గెలుస్తా..

## ఇదే జోష్‌తో పని చేయండి
## వరంగల్ పశ్చిమ అభ్యర్థి వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఇంటీరియర్ డిజైనర్స్, లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుంచి కుటుంబ సమేతంగా ఇక్కడికి వచ్చి ఎన్నో ఏళ్లుగా కూలీలుగా పనిచేస్తున్న కార్మికులందరికీ నమస్కారం తెలిపారు. మీరందరూ కూడా పనివాళ్లు కాదని, నా ఇంటి వాళ్లని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల సంక్షేమం కోసం, వారి బాగోగుల విషయంలో అనేక పథకాలను అందించి అండగా నిలిచామన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఇక్కడున్న మీకు అనేక సమస్యలు ఉన్నాయని, వాటిలో కొన్ని సమస్యలు నెరవేరాయని, ఇంకా కొన్ని సమస్యలు అలానే ఉన్నాయని, వాటిని త్వరలోనే పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందరికి ఉపాధి కోసం నిరంతరం పనిచేస్తున్నానని, కార్మికుల బాగోగుల కోసం మే నెలలో నెల మొత్తం కార్మిక మాసోత్సవాన్ని నిర్వహించి కార్మికుల అభివృద్ధి సంక్షేమం దిశగా పనిచేశానన్నారు. కార్మికుల పిల్లలు చదువుకోవడానికి విద్యా, వైద్య పరంగా అనేక సహాయ సహకారాలు అందించానన్నారు. లేబర్ కార్డు, హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను కూడా ఇచ్చామని, ఇంకా కొంతమందికి ఇచ్చేవారు ఉన్నారని వారిని జనవరిలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి హెల్త్ కార్డులు ఇస్తానని అన్నారు. సుమారు 1500 మంది స్వచ్ఛందంగా వచ్చి మాకు మద్దతు తెలపడం ఆనందంగా ఉందన్నారు. వీరు ఇంటి మనుషులుగా గుర్తిస్తున్నామన్నారు. భారీ మెజారిటీతో మేము గెలవబోతున్నామని, 50వేలకు పైచిలుకు మెజారిటీ రాబోతుందని, ముచ్చటగా మూడోసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడుతుందని, సీఎం కేసీఆర్ అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిక్, సోను, సహిద్, సలీం, బాబా, అజాద్, సాజిద్ అలీ, అనూప్, వహిద్, సందీప్, మనోజ్, మున్ని లాల్, శిబుతోపాటు పాల్గొన్నారు

# జనానికి అండగా నిలిచే నాయకుడు దాస్యం

## కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జనం కోసమే మనం అనే నాయకుడు దాస్యం వినయ్ అని, భారీ మెజారిటీతో వినయ్ భాస్కర్ ను గెలిపించుకుందామని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. శనివారం 7వ డివిజన్ లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఆయన బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలను, పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. వినయ్ భాస్కర్ రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేవలం ఓట్లప్పుడు కాకుండా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉన్న నాయకుడు వినయ్ భాస్కర్ అని తెలిపారు. దాదాపు 5వేల కోట్లతో నియోజకవర్గంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారని వివరించారు. నగరాన్ని ఐటీ హబ్ గా, ఎడ్యుకేషనల్ హబ్ గా, కల్చరల్ హబ్ గా, హెల్త్ హబ్ గా మార్చడంలో విశేషంగా కృషి చేశారని అన్నారు. అన్ని వర్గాలకు అండగా నిలిచిన నాయకుడు వినయ్ అన్న అని తెలిపారు. ప్రచారంలో స్థానిక కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, ఇంచార్జ్ కిరణ్, నాయకులు మధు, చారి, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు

# తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు ఖాయం



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** తెలంగాణలో విద్యార్థులకు నిరుద్యోగులకు మోసం చేసిన పార్టీ బీఆర్ఎస్ అని, సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని దొంగ హామీలు ఇచ్చి తెలంగాణలో కేసీఆర్ కుటుంబ పాలనతో లక్షల కోట్లు మింగారని ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగుల చింటూ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ తీరుతో నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో నిరుద్యోగులు, విద్యార్థులు తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని గద్దె దించి, దొరల పాలనకు చరమగీతం పాడాలన్నారు. తెలంగాణ సమాజానికి విద్యార్థులు ఆదర్శంగా ఉండాలన్నారు. కాబట్టి తెలంగాణలో జరిగే ఎన్నికల్లో విద్యార్థులు, నిరుద్యోగులు ఇందిరమ్మ పాలన కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని కోరుతున్నామని ఆయన తెలిపారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి

## టీడీపీపీ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి వేణుచారి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఈనెల 30న జరగబోయే ఎన్నికలలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి సమస్యలను పరిష్కరిస్తానని, ఒకసారి ఎమ్మెల్యే గా అవకాశం ఇచ్చి అధిక మెజారిటీ తో గెలిపించాలని తెలంగాణ ద్రవిడ ప్రజల పార్టీ (టీడీపీపీ) వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఐలాపురం వేణుచారి వరంగల్ పశ్చిమ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు న్యాయవాది పూసాల శ్రీకాంతాచారి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ ద్రవిడ ప్రజల పార్టీ (టీడీపీపీ)నుంచి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నానని, నన్ను పశ్చిమ ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నేను విశ్వబ్రాహ్మణ హెల్పింగ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా, విశ్వబ్రాహ్మణ యూత్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేస్తున్నానని, దశాబ్ధకాలంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. నిరుద్యోగులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాయ మాటలు చెప్పి మోసం చేశాయని, నిరుద్యోగుల బాధలు , కష్టాలు నాకు తెలుసని, నన్ను ఎమ్మెల్యే గా గెలిపిస్తే యువతకు నా వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఈ నెల 30న జరుగబోయే ఎన్నికలలో వరంగల్ పశ్చిమ ప్రజలు బ్యాట్ గుర్తు కు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని వేణు చారి అభ్యర్థించారు.

# బీఆర్ఎస్‌లో చేరిన కొమ్ము రమేష్



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** వర్ధన్నపేటలో కాంగ్రెస్ పార్టీకి గట్టిదెబ్బ తగిలింది. గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారిని పక్కన పెట్టి కొత్తగా వస్తున్న వారికి ప్రాధాన్యం ఇస్తున్న వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఅర్ నాగరాజు వ్యవహార శైలిపై యూత్ అధ్యక్షుడు, నాగరాజు వ్యక్తిగత అనుచరుడు కొమ్ము రమేష్, పర్వతగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మూడు దేవరాజ్ లు వ్యతిరేకత వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోకు ఆకర్షితుడై, స్థానిక ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పనితీరు నచ్చి తాము బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. రానున్న రెండు మూడు రోజుల్లో యూత్‌కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా వలసలు ఉంటాయన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు



**వరంగల్ వాయిస్,మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మంథని నియోజకవర్గంలోని మహాదేవ్ పూర్ మండలం అంబట్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, యువకులు బీఆర్ఎస్ పార్టీలోకి చేరగా వారికి మంథని నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు వారికి కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.

# కేసీఆర్‌ది ఎన్ కౌంటర్ల ప్రభుత్వం




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే ఎన్ కౌంటర్లు ఉండవని చెప్పిన కేసీఆర్ ఎన్ కౌంటర్ పేరుతో విప్లవ సంస్థల నాయకులను, కార్యకర్తలను చంపించాడని న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు రాచర్ల బాలరాజు విమర్శించారు. శనివారం హనుమకొండలోని కాళోజీ విగ్రహం వద్ద సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ప్రచురించిన కరపత్రాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాచర్ల బాలరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వాల అడుగుజాడలలో కేసీఆర్ ప్రభుత్వం నడిచిందని, రాజ్యాంగ బద్ధ ప్రజాస్వామ్య హక్కులను హరించి వేసిందని న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ లింగన్నతో పాటు ఇతర విప్లవ సంస్థల నాయకులను, కార్యకర్తలను ఎన్ కౌంటర్ల పేరుతో హత్య చేసిందని అన్నారు.. కేజీ టు పీజీ ఉచిత విద్య అమలు చేస్తామని చెప్పి ప్రైవేటు యూనివర్సిటీలను తెచ్చిందని దళితులకు మూడు ఎకరాలు ఇస్తామని ప్రకటించి అమలు చేయలేక దళిత బంధు అని మరొక కొత్త నాటకం ఆడిందన్నారు. అది కూడా అమలు చేయలేక పోయిందని ఆయన మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టీయూ నగర ప్రధాన కార్యదర్శి జన్నారం రాజేందర్, పీడీఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి రంజిత్, గద్దల ప్రభాకర్, సాంబయ్య, కరుణాకర్, కృష్ణ, హరిబాబు, అక్బర్, ఎండి ఖాన్, బండి చంద్రమౌళిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని 29వ డివిజన్ లోని పాపయ్యపేట, ఓఎస్ నగర్ లో, పార్టీ సీనియర్ నాయకులు రాచర్ల రాము ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ కోఆర్డినేటర్ నార్లగిరి రమేష్ విచ్చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్, ముప్పు సతీష్, నక్కజ్యోతి, గుడిబో యిన శ్రీనివాస్, వంగూరి వెంకటేశ్వర్లు, అలువాల జయరాజు, మహమ్మద్ జలీల్ పాషా, మహమ్మద్ తాహిసిన్, మహమ్మద్ గౌస్ పాషా, మహమ్మద్ ఫర్ధిన్, సింగారపు వంశీ, రాచర్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.

# వర్ధన్నపేట బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

## కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్ తూర్పాటి సులోచన



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** నియోజక వర్గం 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటీ సులోచన-సారయ్య హైదరబాద్ లోని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సమక్షంలో వర్ధన్నపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నాగరాజు వారసుడు దిలీప్ రాజ్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రేవంత్ రెడ్డి తూర్పాటి దంపతులను కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ దాల్వి , టీపీసీసీ ఉప అధ్యక్షురాలు బంద్రు శోభా రాణి, వరంగల్ పార్ల మెంట్ కాంటెస్టెడ్ నాయకుడు దొమ్మాటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక మాస పూజలు



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసోత్సవ పూర్వక వజ్ర గ్రథిత పాశుపత మహారుద్రయాగ సహిత ఆకాశ దీపోత్సవ మహా అన్నదాన కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మశ్రీ కోమాళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ ఆచార్యత్వమున ఆలయ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు అధ్యక్షతన అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఉదయం సుప్రభాత సేవ, విఘ్నేశ్వర పూజ అనంతరం పరకాల పట్టణంలోని డీజీ యోధా యజమాని కొక్కిరాల దీప్తి -రాకేష్ రావు దంపతులు స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు మహా అన్నదానం చేశారు. సాయంత్రం అల్పాహారం నూక రమ్య -సతీష్ దంపతులు ఏర్పాటు చేశారు. మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, వీరేష్ రావు భక్తులు పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటేద్దాం..



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన పెద్దమనిషి నాళ్లం వీరన్న, వావిలాల గ్రామ యంగ్ స్టార్స్ యూత్ అధ్యక్షుడు బైరి రంజిత్ కుమార్, యూత్ సభ్యులు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ స్వగృహంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే శంకర్ నాయక్ కండువా కప్పి ఆహ్వానించారు. అందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ మేనిఫెస్టోను స్వాగతిస్తున్నాం

### బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** శాసనసభ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయ కార్మికుల, ఉపాధి కార్మికుల డిమాండ్స్ చేర్చడాన్ని స్వాగతిస్తున్నట్లు భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు తెలిపారు. వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12వేల రూపాయలు అందజేయడం, ఇంటి స్థలం లేని వారికి 120 గజాల జాగా ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్ష రూపాయలు అందజేయడం, ఉపాధి హామీ పనులను సంవత్సరంలో 150 రోజులు కలిగించడం కూలీ రేటు పెంచడం, 57 సంవత్సరాల వారికి నెలకు నాలుగు వేల రూపాయల పెన్షన్అందజేయడం, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు రూ.2500 ఇవ్వడంతో పాటు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్య, వైద్యం మొదలైన వాటిని ఎన్నికల ప్రణాళికలో చేర్చడం స్వాగతించాల్సిన అంశాలన్నారు. ఈ డిమాండ్స్ ను అమలుపరిచి చిత్తశుద్ధిని నిరూపించుకోకపోతే భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలను ఏ పార్టీ అయినా సరే ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రజల ప్రయోజనాల కోసం పాటుపడే అభ్యర్థులను గెలిపించాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థుల సామర్థ్యాలను పెంపోందించాలి



**వరంగల్ వాయిస్, కాజీపేట :** తరాలపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఆర్జేడీ వరంగల్ సత్యనారాయణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అనివార్యమని, దాని కోసం ప్రభుత్వం ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సమావేశాన్ని ప్రతినెల మూడో శనివారం నిర్వహిస్తుందని తెలిపారు. అదే విధంగా తల్లిదండ్రులు వారి పిల్లలకు ఉన్న సామర్థ్యాలను గుర్తిస్తూ వాటిని అభినందిస్తూ లేనటువంటివి నేర్చుకునే ప్రయత్నంలో ప్రోత్సహించాలని చెప్పారు. పిల్లలను ఎప్పుడు మందలించకూడదని వారిలో అభద్రతాభావాన్ని కలిగించకూడదని పేర్కొన్నారు. అదే విధంగా నవంబర్ 14 నుంచి 20 వరకు పిల్లల భద్రత వారోత్సవాలు నిర్వహించబడుతున్నందున దానికి సంబంధించిన ప్రతిజ్ఞను తల్లిదండ్రులతో చేయించారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరు చాలా బాగుందని, తల్లిదండ్రులుగా మనం శ్రద్ధ పెడితే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో కమ్యూనిటీ మొబిలైజేషన్ కోఆర్డినేటర్ బి.రాధ, ప్రధానోపాధ్యాయులు అరుణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ ప్రజలకు కన్నీరు.. కేసీఆర్ నియోజక వర్గానికి సాగునీరు

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** నన్ను గెలిపిస్తే ... అసెంబ్లీ లో హుస్నాబాద్ ప్రజల గొంతుకై వినిపిస్తానని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమం లో భాగంగా పొన్నం శనివారం కోహెడ మండలం లోని శనిగరం, గుండా రెడ్డి పల్లి, తంగెళ్ళ పల్లి, కూరెళ్ళ, కొండేటి పల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ తనను హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే హుస్నాబాద్ ప్రజల సమస్యలను అసెంబ్లీలో వినిపిస్తానని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ పదేళ్ల పాలనలో శాసనసభలో ఎన్నిసార్లు మాట్లాడాడు అని, ఎంపీగా పార్లమెంట్లో తన గలం విప్పి నియోజకవర్గంలో ఎంత అభివృద్ధి చేశానో చూపెడతానని పొన్నమన్నారు. హుస్నాబాద్ నియోజక వర్గ ప్రజల కన్నీరు... కేసీఆర్ నియోజక వర్గానికి సాగునీరు అని, ఏక కాలంలో ఋణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నంతో పాటుగా సీపీఐ సిద్ధిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, సామాజిక సేవకురాలు మంజులా రెడ్డి, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు బస్వరాజు శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు మంద ధర్మయ్య, సీపీఐ మండల కార్యదర్శి ముంజ గోపి, వరికొలు ఎంపీటీసీ జయరాజు, మాజీ సర్పంచులు శెట్టి సుధాకర్, దొమ్మాట జగన్ రెడ్డి, గొరిట్యాల లక్ష్మణ్, భీం రెడ్డి మల్లారెడ్డి, వకులాభరణం భాను ప్రకాష్, నారాయణ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకట స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింత కింది శంకర్, మైనార్టీ సెల్ మహమ్మద్ అంకూస్, కిసాన్ సెల్ అధ్యక్షులు భీంరెడ్డి తిరుపతి రెడ్డి, బండెల బాల కిషన్, గ్రామ శాఖల అధ్యక్షులు ఎండి నసిర్, జాప రాజిరెడ్డి, బోయినీ స్వామి, బండారి రవీందర్, బోయినీ సంపత్, బండారి శ్రీశైలం, పలు గ్రామ శాఖల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## భారత క్రికెటర్లకు అభినందనలు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దామెరలోని ఏకశిల ఫ్రైమ్ పాఠశాల విద్యార్థులు ఆదివారం జరగబోయే వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ లో విజయం సాధించాలని, 140 కోట్ల భారతీయుల కలను నెరవేర్చాలని, టీం ఇండియాకి వినూత్న రీతిలో ముందస్తు విజయోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి భారత క్రికెటర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి పాల్గొని భారత క్రికెటర్లు విజయం సాధిస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్, స్టాప్ ఇంచార్జ్ నవీన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండలంలోని అడ్వాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఉప సర్పంచ్ కోట సుమలత, కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకుడు కోట సంతోష్, గ్రామ నాయకపోడు కుల పెద్ద బండెల దేవేందర్, కోట అశోక్ ,రాజశేఖర్ లతో పాటు 20మంది కాంగ్రెస్ నాయకులు శనివారం పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు అజ్మీరా బాలాజీ నాయక్, ఎల్‌ఎచ్ పీఎస్ జిల్లా అధ్యక్షుడు అజ్మీరా సమ్మయ్య నాయక్, గ్రామ అధ్యక్షుడు అజ్మీరా శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రనీల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నవ ఓటర్లు



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** మండలంలోని ముల్కనూరు గ్రామంలో శనివారం మాణిక్యపూర్, రంగయ్యపల్లి, రత్నగిరి, వంగర, ఎర్రబెల్లి, గట్లనర్సింగపూర్ ఆయా గ్రామాల నుంచి నూతనంగా నమోదైన ఓటర్లు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వొడితల సతీష్ కుమార్ తనయుడు ఇంద్రనీల్ సమక్షంలో మండల అధ్యక్షుడు మార్పాటి మహేందర్ రెడ్డి యూత్ అధ్యక్షుడు తాళ్లపల్లి కుమార్ ఆధ్వర్యంలో నూతన ఓటర్లకు ఇంద్రనీల్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముల్కనూరు గ్రామ సర్పంచ్ మాడుగుల ప్రెస్ కొంరయ్య, ఎంపీటీసీ బొల్లంపల్లి రమేష్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్, జడ్పీటీసీ వంగ రవీందర్ గౌడ్, ఉప సర్పంచ్ లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## జోరందుకున్న కాంగ్రెస్ ప్రచారం



**వాయిస్ మహాదేవపూర్, కాళేశ్వరం :** మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో దళిత వార్డులో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్ మాట్లాడుతూ మేనిఫెస్టో రూపకర్త ఏఐసీసీ కార్యదర్శి మంథని శ్రీదర్ బాబు రూపొందించిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకుపోవాలని, ప్రతీ ఇంటికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చేరాలని కోరారు. కార్యకర్తలు, నాయకులు అందరూ కలిసి ఇంటింటికి తిరుగుతూ మేనిఫెస్టో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మంగాయ్ లక్ష్మణ్, ఎంపీటీసీ రేవెల్లి మమత, మాజీ ఎంపీపీ బందేల సత్తమ్మ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లేతాకరి రాజబాబు -రమ్య, వార్డు సభ్యులు లేతకరి కవిత, మంగాయ్ సదువలి, మైనార్టీ ప్రధాన కార్యదర్శి జనీ, జిల్లా కార్యదర్శి మతిన్, మండల ప్రధాన కార్యదర్శి చేకుర్తి శంకరయ్య, సీనియర్ నాయకులు వామన్ రావు, మాచర్ల సారయ్య శ్రీనివాస్, అనిల్, వరప్రసాద్, హైదర్, రాజ శేఖర్, అశోక్ పాల్గొన్నారు.

## వృద్ధులకు ఉచిత ఆరోగ్య శిబిరం



**వరంగల్ వాయిస్, పరకాల :** హనుమకొండలోని రెడ్ క్రాస్ సొసైటీ, మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో దామెర మండలంలోని లాదెల్ల గ్రామంలో శనివారం వృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరాన్ని హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎంపవర్ మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహాకారంతో 60సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులకు ఇంటి వద్దనే సేవలనందించేందుకు హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల సేవలు అందిచడం జరుగుతుందని, ప్రతి నెల మీ గ్రామానికి వచ్చి క్యాంపు నిర్వహించి వృద్ధులకు బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరాలను గ్రామాలలోని వృద్ధులంతా సద్వినియోగం చేసుకోవాలని పాలకవర్గం కోరింది. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు జి.డా.జి.కిషన్ రావు, డా.టి.మదన్ మోహన్ రావు, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, అరువ గంగాధర్, పవన్, కేశోజు రమేష్, శ్రీకాంత్ పోశాలు, గ్రామస్తులు బత్తుల శ్రీకాంత్, సాయి, వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తాం

## సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి




**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్, బీజేపీల పట్ల ప్రజలలో విశ్వాసం లేదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం వరంగల్ నగరంలోని శివనగర్ లోని సీపీఐ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టడంలో బీజేపీ విఫలమైందని అన్నారు. కేంద్రంపై బీఆర్ఎస్ వైఖరి మారడం, లిక్కర్ కేసులో కవితను అరెస్టు చేయకపోవడం తదితర కారణాలతో బీఆర్ఎస్, బీజేపీల మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని ప్రజలు భావిస్తున్నారని, అందుకే బీజేపీ నుంచి నాయకులందరూ కాంగ్రెస్ లో చేరుతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ హామీలను కూడా ప్రజలు నమ్మడం లేదని, కేసీఆర్ మాటల మనిషే అని తేలిపోయిందని అన్నారు. తెలంగాణ ఉద్యమమే నీళ్లు, నియామకాల కోసం జరిగిందని, కానీ యువకులకు ఉద్యోగాలు రాలేదని, నిరుద్యోగ భృతి ఇవ్వలేదని,నియామకాలన్నీ లీకేజీల మయంగా మారిపోయాయని అన్నారు. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే మునిగి పోయిందని, కానీ కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు నేటికీ చెక్కు చెదర లేదని అన్నారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ ప్రజలలో విశ్వాసం కోల్పోయిందని, ఆ పార్టీ ప్రజాప్రతినిధులు కూడా ప్రజల సంక్షేమాన్ని మరిచి స్వలాభం కోసమే పని చేశారని అన్నారు. రాష్ట్రంలో ప్రజాసమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీతో ఎన్నికల అవగాహన చేసుకోవడం జరిగిందని, ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సీపీఐ మద్దతుతో కాంగ్రెస్ గెలుపు ఖాయం అవుతుందన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాస్ రావు, జిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, మారుపాక అనిల్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే బాష్ మియా, జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్సా రవీందర్, గన్నారపు రమేష్, దండు లక్ష్మణ్, వీరగోని శంకరయ్య, తోట చంద్రకళ, గుండె బద్రి, జన్ను రవి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిన యువత



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** రఘునాథ్ పల్లి మండలం బానాజీపేట గ్రామానికి చెందిన యువకులు బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలను చూసి గ్రామ యువకులు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. సర్పంచ్ రవి, మండల పార్టీ అధ్యక్షుడు వారాల రమేష్ ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి  కడియం శ్రీహరి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా, వారికి కండువా కప్పి ఆహ్వానించారు.

# అప్పుల రాష్ట్రంగా మారిన తెలంగాణ

## బీజేపీ అభ్యర్థి కాళీ ప్రసాదరావు



**వరంగల్ వాయిస్, పరకాల :** సంగెం మండలం చింతలపల్లి-కృష్ణా నగర్ గ్రామాల్లో శనివారం పరకాల నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కాళీ ప్రసాద్ రావు ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దళితుల వల్లనే రాష్ట్రం ఆగమైందన్నా దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి కేసీఆర్ అని మండిపడ్డారు.  మింగ మెతుకు లేదు మీసాలకు సంపెంగనూనే అన్నట్టు మిగులు బడ్జెట్ అని చెప్పి తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చారని ఎద్దేవా చేశారు. దేశంలోనే నెంబర్ వన్ తాగుబోతుల రాష్ట్రంగా తెలంగాణు మార్చాడన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బెల్ట్ షాపులను తీసేస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, గిరిజన అన్ని వర్గాలకు న్యాయం చేసిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని తెలిపారు. ఉచిత విద్య వైద్యం కావాలన్నా, బీసీ బిడ్డ ముఖ్యమంత్రి కావాలన్నా బీజేపీ అధికారంలోకి రావాలన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల అభ్యున్నతికి మోడీ కృషి



**వరంగల్ వాయిస్, తొర్రూరు:** పాలకుర్తి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి లేగా రాం మోహన్ రెడ్డి గెలుపు కోరుతూ శనివారం ఫత్తేపురం, మాటేడు, పోలేపల్లి, సోమారం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థి లేగా రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రదాని నరేంద్ర మోడీ పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తూ పేదల పక్షపాతిగా మారిపోయాడని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి మోడీ కృషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణకు బీజేపీ నేతృత్వంలో బీసీని ముఖ్యమంత్రి చేస్తామని హామీ ఇచ్చిన మోడీ , గత నలభై ఏళ్లుగా పోరాటం చేస్తున్న ఎస్సీ వర్గీకరణ కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారని, మోడీ నేతృత్వంలో సామాజిక న్యాయం జరుగుతుందని తెలిపారు. మహిళా బిల్లు విషయంలో నలబై ఏళ్లుగా కొనసాగుతున్న అనిశ్చితికి పార్లమెంటు లో ఆమోదం తెలిపి చారిత్రక నిర్ణయం తీసుకున్నారని అన్నారు. పాలకుర్తిలో కమలం జెండా ఎగురవేయడం ఖాయమని తెలిపారు. పాలకుర్తి ప్రజలు స్థానికులకే పట్టం కట్టే స్థానికేతరులైన బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను చిత్తు చిత్తుగా ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బీజేపి రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, ఎస్సీ మోర్చా మహబూబాబాద్ పార్లమెంటు ఇంచార్జి అలిసేరి రవిబాబు, శక్తి కేంద్రం ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు పైండ్ల రాజేష్, బొల్లం సాయి, కాగు నవీన్, సంతోష్, రాజు, నరేష్, కార్తీక్, జనసేన నాయకులు వెల్తూరి నగేష్, కొండ్లె ఉమేష్, జలకం శివ, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకే మా మద్దతు



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** మండల కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు 50మంది బీజేపీలో చేరారు. వారికి బీజేపీ రాష్ట్ర నాయకుడు వంగాల సమ్మిరెడ్డి మంద ఐలయ్య కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పోలేపాక సమ్మయ్య, శివ, ప్రసాద్, కళ్యాణ్, టింకు, సురేష్, ప్రభాకర్, ఉపేందర్, శ్రీకాంత్, చందు, సాధిక్, శ్రీనివాస్, కుమార్, కళ్యాణ్, శ్రీనివాస్, పాపా అయ్యా, అరవింద్, కార్తీక్, కాంగ్రెస్ నుంచి ఎస్సీ కులస్థులు హేమలత, సరిత, సుకన్య, సౌజన్య, రాధికా, ఇతరులు బీజేపీలో చేరారు.  ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణకు హామీ ఇచ్చిన  ప్రధాని నరేంద్ర మోడీకి, బీజేపీకి మేమంతా మద్దతు తెలుపుతున్నామని అన్నారు. బీసీ అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ ను లిపించుకుంటామని, దొరల పాలన వద్దని అన్నారు.  ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కన్నెబోయిన రాజయ్య యాదవ్, బీజేపీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, అగ్రంపాడు మాజీ సర్పంచ్ గుల్లపల్లి వెంకన్న, బీజేవైఎం నియోజకవర్గ కో కన్వీనర్ ఉగా సాయి కృష్ణ, రవ్వ శివ ప్రసాద్, వేముల సురేష్, కొత్తపల్లి రాజు, పెండ్డి సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి ఓటర్ స్లిప్పు అందాలి



**వరంగల్ వాయిస్ మహబూబాబాద్ :** ప్రతి ఓటర్‌కు సమాచార స్లిప్పు అంది తీరాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక ఆదేశించారు. శనివారం మహబూబాబాద్ మండలంలోని ఆమనగల్ శనిగపురం గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సందర్శించి పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బీఎల్ఓను ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ తీరును అడిగి తెలుసుకున్నారు. ఓటర్ స్లిప్ ను ఇతరులకు ఇవ్వరాదని, నేరుగా ఓటర్ కే అందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ వీల్ చైర్స్ రాంపులు, నీటి సదుపాయం, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం వంటివి తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. వెబ్ కాస్టింగ్ ఉన్నందున సీసీ కెమెరాలు ఏర్పాటుకు త్రీ పిన్ ప్లగ్ ను కూడా ఏర్పాటు చేయాలన్నారు. కాంపౌండ్ లేని పోలింగ్ కేంద్రాలకు భారీ కేడ్ చేయించాలని భద్రత పెంచాలన్నారు. కలెక్టర్ వెంట మహబూబాబాద్ తాసిల్దార్ సహాయ రిటర్నింగ్ అధికారి భగవాన్ రెడ్డి, ఎంపీడీవో సెక్టోరియల్ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# కేసీఆర్ పాలనలోనే మానుకోట అభివృద్ధి

## మంత్రి సత్యవతి రాథోడ్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ గెలుపు కోరుతూ రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడాలేని విధంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు తెలంగాణలోనే అమలు అవుతున్నాయన్నారు. ఆసరా పెన్షన్లు, రైతుబంధు వంటి పథకాలు తెలంగాణలో తప్ప దేశంలో మరెక్కడా అమలు కావడం లేదన్నారు.  2014కు ముందు, ప్రస్తుతం ఉన్న మానుకోటకు ఒక్కసారి బేరీజు వేసుకోవాలని, సీఎం కేసీఆర్ పాలనలో మానుకోటను జిల్లా చేసుకున్నామని, అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్నామని పేర్కొన్నారు. ఒక్క ఛాన్స్ కాదు..కాంగ్రెస్ కు 11 ఛాన్స్ ఇచ్చామని, ఏం చేశారని ప్రశ్నించారు. మహబూబాబాద్ కు ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.50కోట్ల ప్రత్యేక నిధులను కేటాయించారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే మానుకోట రూపురేఖలు మారిపోతాయన్నారు. బీజేపీ పదేండ్ల పాలనలో సిలిండర్ రేటును దాదాపుగా మూడింతలు చేయగా, మళ్లీ కట్టెల పొయ్యిపైనే ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్, బీజేపీకి ఓటుతో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్  కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఉద్యమాల గడ్డ నా అడ్డా..

# ప్రజలే నా బలం, బలగం



పరకాలలో కాషాయ జెండా రెపరెపలాడటం ఖాయం

చల్లా ఓటమితోనే ఇక్కడ అభివృద్ధి సాధ్యం


బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులను తరిమికొట్టాలి

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాదరావు



పరకాల నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి **డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు** ప్రచారంలో దూసుకుపోతున్నారు. అడుగడుగునా ప్రజలు ఆయనకు నీరాజనాలు పలుకుతున్నారు. మహిళలు బతుకమ్మలు, బోనాలతో ఘన స్వాగతం పలుకుతుండగా గ్రామ గ్రామాన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. సబ్బండ వర్గాల మద్దతు లభిస్తుండడంతో బీజేపీ ప్రచారం ఉత్సాహంగా సాగుతోంది. ఈ సందర్భంగా 'వరంగల్ వాయిస్' ప్రతినిధితో కాళీ ప్రసాదరావు మాట్లాడుతూ.. పరకాల ప్రజలే నా బలం.. బలగం అంటున్నారు. ఊరూ, వాడ కలియ తిరుగుతున్న ఆయన ఒకసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి మీ సేవలో తరిస్తాను అంటూ ప్రజలను వేడుకుంటున్నారు.







(వరంగల్ వాయిస్, పరకాల)

గత పదేళ్లుగా నియంతృత్వ పోకడలతో ప్రజలను అణచివేస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఓటమితోనే పరకాల నియోజకవర్గం అభివృద్ధికి నోచుకుంటుందని పరకాల బీజేపీ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు అభిప్రాయపడ్డారు. ఆయనకు అహం పెరిగిందని, ఒకే సామాజిక వర్గాన్ని ప్రోత్సహిస్తూ పరకాలలో రాజకీయం చెలాయిస్తున్నారని దుయ్యబట్టారు. బడుగు, బలహీన వర్గాలకు బీజేపీతోనే న్యాయం జరుగుతుందని తెలిపారు. చల్లా నియంతృత్వ పోకడలతో పరకాల నియోజకవర్గంలో అధికారం, అభివృద్ధి కొంతమంది చేతుల్లోనే బంది అయిందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలను బీఆర్ఎస్ పార్టీ ఓటు బ్యాంకుగా వాడుకుంటూ అభివృద్ధికి దూరం చేసిందని మండిపడ్డారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో బీసీలకు అడుగడుగునా అన్యాయం జరిగిందన్నారు. విద్య, వైద్య, ఉద్యోగ, పదోన్నతి రంగాల్లోనే కాకుండా సంక్షేమ పథకాల అమలులో సైతం తీవ్ర అన్యాయం జరిగిందని వాపోయారు.

## బీఆర్ఎస్‌ను బొంద పెట్టాలి..

కేసీఆర్ ప్రభుత్వం బడ్జెట్లో బీసీలకు కేటాయిస్తున్న అరకొర నిధులను కూడా ఖర్చు చేయక పోవడం దారుణమన్నారు. చదువుకున్న బీసీ యువత ఉపాధి లేక ఆర్థికంగా దుర్భర జీవితం గడుపుతున్నారని డాక్టర్ కాళీ ప్రసాద్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష రూపాయల బీసీ బంధును ఊరికి ఒకరిద్దరికి ఇచ్చి మొత్తం బీసీ సమాజాన్ని బాగు చేసినట్టు గొప్పలు చెపుతున్న బీఆర్ఎస్ ను బొంద పెట్టాలన్నారు. మిగులు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు అవినీతి, అక్రమాలతో ప్రజాధనాన్ని దోచుకొని కుటుంబ పాలనను సాగిస్తున్నాయన్నారు. ప్రధాని మోదీ పరిపాలనలో దేశం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకెళ్తుందన్నారు. దళిత బంధు పథకంలో రాష్ట్ర ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని ఆరోపించారు.

## కాషాయ అడ్డ.. పరకాల గడ్డ

ప్రజా ఉద్యమాలకు ఊపిరినందించిన పరకాల గడ్డ మొదటి నుంచి కాషాయానికి అడ్డా అని పగడాల కాళీ ప్రసాదరావు అన్నారు. బడా కాంట్రాక్టర్లు ఇద్దరు డబ్బులను నమ్ముకున్నారని దుయ్యబట్టారు. ప్రజలే నా బలం..బలగం కూడా. చివరి శ్వాస ఉన్నంతవరకు ప్రజలకు సేవలు అందించడమే నా లక్ష్యం అని పేర్కొన్నారు. పరకాల నియోజకవర్గంలో చల్లా ధర్మారెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి పోటీ పడుతున్నా.. బహుజన బిడ్డగా జనం ముందుకు వచ్చానన్నారు. ఈ గుత్తేదారులకు డబ్బులే ప్రధానమైతే.. తనకు ప్రజల ఆశీస్సులే బలమని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ పనులు చేసి అక్రమంగా వారు డబ్బులు సంపాదించారని, ప్రజలు వారి డబ్బులు తీసుకొని బీజేపీకి పట్టం కట్టాలన్నారు. ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా ముందుకు వస్తున్నానని, అధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు కోసం ప్రజలు సహకరించాలని వేడుకున్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం పరకాలలో అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని ఆయన పేర్కొన్నారు. పరకాలలో పుట్టి పెరిగిన బిడ్డగా రాజకీయాల్లోకి వచ్చానని, మీరంతా ఆదరించి గెలిపించాలని కాళీ ప్రసాదరావు కోరారు.

## అసమర్థ ఎమ్మెల్యే ధర్మారెడ్డి..

పేదల సంక్షేమాన్ని విస్మరించిన పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అసమర్థుడని డాక్టర్ కాళీ ప్రసాద్ రావు విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార పార్టీ నాయకులు డబ్బుల ఆశ చూపి ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అధికార పార్టీ నేతలు మాయ మాటలు, ప్రలోభాలు, ఇబ్బందులకు గురిచేసినా ప్రజలు వారిని నమ్మేస్థితిలో లేరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ పడుతున్న రేవూరి ప్రకాష్ రెడ్డి నర్సంపేటను అభివృద్ధి చేసిందే నిజమైతే.. అక్కడి ప్రజలు ఆయనను ఎందుకు ఓడిస్తారన్నారు. స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గ్రామాల్లో ప్రచారానికి వెళితే ప్రజలే నిలదీస్తున్నారన్నారు. ఈ బడా కాంట్రాక్టర్లిద్దరిని చిత్తుగా ఓడించాలని ప్రజలకు కాళీ ప్రసాదరావు విజ్ఞప్తి చేశారు. కమలం పువ్వుకు ఓటేసి బీజేపీకి అవకాశం ఇస్తే బీసీ నాయకుడు ముఖ్యమంత్రి అవుతారన్నారు. ఈసారి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని నెలరోజులలోపే బీజేపీ అధికారంలోకి రాబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఈసారి గెలిచేది బీజేపీనే..

డాక్టర్ కాళీ ప్రసాదరావు అంటే ఆత్మీయత.. బీఆర్ఎస్ అంటే అహంకారం.. కాంగ్రెస్ మోసాలకు చిరునామా. కాబట్టి ఈసారి గెలిచేది బీజేపీనేనన్నారు. ఓటు చీలితే ప్రమాదం.. జర ఆలోచించండి అంటూ విజ్ఞప్తి చేస్తున్నారు. పదేళ్ల పాలనలో రాష్ట్రం ఆగమైందని పరకాల కాళీ ప్రసాద్ రావు దుయ్యబట్టారు. మళ్లీ వాళ్లు అధికారంలోకి వస్తే మన బతుకులు నాశనమవుతాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాషాయ పార్టీ వేవ్ కనిపిస్తోందని, బీసీ సీఎం పక్కా అవుతారన్నారు. ప్రజలు గర్వంగా కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భాజపాను గెలిపించాలన్న పట్టుదలతో ఉన్నారన్నారు. సీఎం కేసీఆర్ అంటే అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అని ఆయన పేర్కొన్నారు. బీఆర్ ఎస్ ప్రభుత్వం యువతను పట్టించుకోలేదని, ఉద్యోగ, ఉపాధి మార్గాలు లేకపోవడంతో వారికి ప్రభుత్వంపై నమ్మకం పోయిందన్నారు. ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి పథకాలు అమలు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని డాక్టర్ కాళీ ప్రసాదరావు విమర్శించారు.









# రూ.1000 కోట్లతో ఎంజీఎం అభివృద్ధి చేస్తాం

**మిగులు రాష్ట్రాన్ని దివాళా తీయించారు**
**విద్య, వైద్య రంగాలు కుదేలయ్యాయి**
**బీఆర్ ఎస్ అంటేనే అవినీతి, కుటుంబ పార్టీ**
**కారు స్టీరింగ్ ఒవైసీ చేతిలో..**
**కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా**




**వరంగల్ వాయిస్, వరంగల్ :** విద్య, వైద్య రంగాలను కేసీఆర్ ప్రభుత్వం కుప్ప కూల్చింది. మిగులు రాష్ట్రాన్ని దివాళా తీయించి అప్పుల కుప్పగా మార్చారంతూ అధికార బీఆర్ ఎస్ పార్టీ, కేసీఆర్ పై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా నిప్పులు చెరిగారు. బీఆర్ ఎస్ అంటేనే అవినీతి, కుటుంబ పార్టీగా మారిందని దుయ్యబట్టారు. సకల జనుల విజయ సంకల్ప సభ పేరిట ఖిలావరంగల్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై బీఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు. కేసీఆర్ అవినీతిని లెక్కించేందుకు వారం రోజులైనా సరిపోదన్నారు. ఓరుగల్లుకు గొప్ప చరిత్ర ఉందన్నారు. ప్రసిద్ధి గాంచిన భద్రకాళి దేవాలయం వరంగల్ లో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినా వ్యక్తి కేసీఆర్ అంటూ ఆరోపించారు. మిషన్ కాకతీయలో కేసీఆర్ సర్కార్ రూ.22 వేల కోట్ల కుంబకోణానికి పాల్పడిందని ఆరోపించారు. అవినీతితో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ గోదావరిలో కలిసిందని, దీని ద్వారా లక్షల కోట్ల ప్రజా ధనం దుర్వినియోగమైందన్నారు. నిజాం నిరంకుశ పాలన కంటే ఎక్కువగా కేసీఆర్ పాలన సాగుతోందన్నారు.

**రూ.1000 కోట్లతో ఎంజీఎం అభివృద్ధి..**

బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.1000 కోట్లతో ఎంజీఎంను అభివృద్ధి చేస్తామంటూ అమిత్ షా హామీ ఇచ్చారు. రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద అస్పత్రిగా గుర్తింపు పొందిన ఎంజీఎం నేడు ఏ దశలో ఉందో అందరికీ తెలుసన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఎంజీఎంను భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపించారు. ఆస్పత్రి మురికి కూపంగా మారిందని, రోగులను ఎలుకు కొరుక్కు తింటున్నా పట్టించుకేవారే కరువయ్యారని విమర్శించారు. బీజేపీకి పట్టం కడితే ఎంజీఎంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు.

**2.50లక్షల ఉద్యోగాలిస్తాం..**

నిరుద్యోగులకు అమిత్ షా గుడ్ న్యూస్ చెప్పారు. నిరుద్యోగ యువతకు కెసీఆర్ చేసిన పాపం గుర్తుచేసుకోవాలన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే 2.50 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామంటూ హామీ ఇచ్చారు. నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా ఏర్పడిన తెంగాణలో నిరుద్యోగులు దగా పడ్డారని ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా ఒక్క ఉద్యోగం లేక ఎంతో మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. నిరుద్యోగ ఆత్మహత్యలను కూడా ప్రభుత్వం వక్రీకరిస్తుందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సెప్టెంబర్ 17 ను అధికారకంగా నిర్వహిస్తామన్నారు.

**ఎంతో చేస్తున్నాం..**

కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ప్రగతి కోసం ఎంతో చేస్తున్నామని అమిత్ షా గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణ కోసం రూ.250 కోట్లను బడ్జెట్ లో కేటాయించిందన్నారు. తెలంగాణకు నేషనల్ హైవే, అనేక సంక్షేమ పథకాలు తీసుకువాచ్చాం అన్నారు. అయితే వీటిని కూడా రాష్ట్ర ప్రభుత్వమే చేసినట్లు కేసీఆర్ చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. భద్రాచలం రామ దేవాలయాన్ని కేసీఆర్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. మియాపూర్ లో రూ.4 వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు.

**ఒవైసీ చేతిలో..**

కారు స్టీరింగ్ ఒవైసీ చేతిలో ఉందని అమిత్ షా ఆరోపించారు. వారు చెప్పినట్లే కేసీఆర్ నడుచుకుంటున్నారన్నారు. మత పరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని ఆయన ప్రకటించారు. బీజేపీ అధికారంలోకి రాగానే ముస్లింలకు ప్రత్యేకగా అమలు చేస్తున్న రిజర్వేషన్లను తీసివేసి బీసీలకు అందజేస్తామన్నారు. చివరగా రామ మందిరం నిర్మాణం కావాలా.. వద్దా అంటూ ప్రశ్నించారు. అయోధ్యకు వినిపించేలా గట్టిగా చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు, పశ్చిమ అభ్యర్థి రావు పద్మ, వర్ధన్నపేట అభ్యర్థి కొండేటి శ్రీధర్, పరకాల అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద రావు, నర్సంపేట అభ్యర్థి కంభంపాటి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షాకు వరంగల్ తూర్పు నియోజకవర్గం ఆధ్వర్యంలో భద్రకాళి అమ్మవారి చిత్ర పటాన్ని బహూకరించారు.

## అమిత్ షాను కలిసిన ఓం ప్రకాష్ కొలారియా

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ పర్యటనకు విచ్చేసిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు ఓం ప్రకాష్ కొలారియా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ వరంగల్ తూర్పు అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు గెలుపు ఖాయమన్నారు.







# కాంగ్రెస్, బీజేపీని నమ్మి గోసపడదామా..

**కేసీఆర్‌కి ఓటేసి సుఖపడదామా..**
**తూర్పు అభవృద్దే నా మొదటి ఎజెండా**
**బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కాంగ్రెస్, బీజేపీని నమ్మి గోసపడదామా..బీఆర్ ఎస్ చీఫ్ కేసీఆర్ కి ఓటేసి సుఖపడదామా..అంటూ వరంగల్ తూర్పు బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ ప్రశ్నించారు. శుక్రవారం 27వ డివిజన్ లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గోవిందరాజుల గుట్ట, దళితవాడ, బొడ్రాయి, గుండ్ర వారి వేది, ముదిరాజ్ కాలనీ, జిట్టేడు హనుమాన్ గుడి, పోస్టాఫీస్, రైల్వే స్టేషన్ మీదుగా రాంకీ, దయానంద కాలనీ, యాకుబ్ పూర, అబ్బనికుంట వరకు పెద్ద ఎత్తున ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలు పూలు చల్లుతూ, డప్పు చప్పుళ్ళతో నరేందర్ కు ఘనస్వాగతం పలికారు. అనంతరం నరేందర్ మాట్లాడుతూ.. పేదింటి బిడ్డగా పేద ప్రజల అభ్యున్నతికి తాను నేను పాటుపడతానన్నారు. పేద ప్రజల గోసలు తెలిసిన వారికే వాటిని తీర్చడం తెలుస్తుందన్నారు. రూ.500 నౌకరితో ప్రారంభమైన తన జీవితం ఒక కార్పొరేటర్, మేయర్, ఎమ్మెల్యేగా ఈ తూర్పు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ప్రజలకు సేవ చేస్తున్నానన్నారు. నేను మీ ఇంటి బిడ్డను ఈ ప్రాంతంపై అవగాహన ఉన్న ఏకైక అభ్యర్థిని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నుంచి పోటీ చేసే అభ్యర్థులు వంచనగిరి, వర్ధన్నపేట ప్రాంతాలకు చెందిన వారు. మన ప్రాంత స్థితిగతులు, మన అవసరాలు, మన గోసలు వాళ్లకు తెలువవన్నారు. వాళ్లకు కావాల్సింది కేవలం ఎమ్మెల్యే సీటు మాత్రమే అన్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను నమ్మితే పచ్చగా ఉన్న వరంగల్ తూర్పు నియోజకవర్గం గొడవలు, రాద్ధాంతాలతో ఆగమైతదన్నారు. మన బిడ్డలను బానిసలుగా చేసుకొని వారి అవసరాలకు వాడుకొని వారి భవిష్యత్తును ఆగం చేస్తారా అంటూ ప్రశ్నించారు. మీ ఇంటి బిడ్డగా కరోనా కష్టకాలంలో మీ వెంట ఉన్నా.. వరదల్లో మీకు సాయం అందించ ఆపదన్నవారికి లేదనకుండా సాయం చేస్తున్నానన్నారు. నేను పుట్టిన ప్రాంతంపైన నాకు మమకారం ఎక్కువ నా ప్రాంతం అభివృద్ధి నా మొదటి లక్ష్యం అన్నారు. నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేశాం రోడ్లు మోరీలు కమ్యూనిటీ హాల్స్ ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో నేను సక్సెస్ అయ్యానన్నారు. గత పాలకులు ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో విఫలమయ్యారని దుయ్య బట్టారు. కాంగ్రెస్ పార్టీ ఆజాంజాహి మిల్స్ అమ్ముకుంది తోళ్ల పరిశ్రమ అంతరించిపోతుంటే చోద్యం చూసింది కానీ పెద్ద మనసుతో కేసీఆర్ మన తలాపున 1200 ఎకరాలలో మెగా టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఇప్పటికే మూడు కంపెనీలు నెలకొల్పడం జరిగిందని, మన బిడ్డలకు 10,000 మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు.

ఇప్పుడు వస్తున్న కాంగ్రెస్, బీజేపీ బిజెపి అభ్యర్థులు కరోనాలో మనతో లేరు, వరదల్లో మనతో లేరు, మన కష్టసుఖాల్లో మనతో లేరని గుర్తు చేశారు. కానీ ఓట్ల కోసం మాత్రం మన వద్దకు వస్తున్నారు తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు. నమ్మి మోసపోకండి అంటూ హితవు పలికారు. చీకట్లు అలుముకుంటాయి అన్న తెలంగాణను వెలుగులు నింపిన ఘనుడు కేసీఆర్ అన్నారు. ఆయన తెలంగాణకు శ్రీరామరక్ష అన్నారు. ఇక్కడ జరిగిన అభివృద్ధి సంక్షేమం దేశంలో ఎక్కడా లేదన్నారు. నియోజకవర్గంలో కలెక్టరేట్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ జిల్లా కేంద్రం రింగ్ రోడ్ నూతన బస్టాండ్ వాడ వాడన రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్,24 అంతస్తులు హస్పటల్ ఇలా గొప్పగా నేను అభివృద్ధి చేశానన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించండి మరింత సేవ చేస్తానంటూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చింతాకుల అనిల్, చింతాకుల సునీల్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు వస్కుల బాబు, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, డివిజన్ అధ్యక్షులు పోలేపాక యాకుబ్, గడ్డమీది రాజేష్, ఇప్ప ఆదినారాయణ, అయిలోని రాజుకుమార్, కుసుమ శ్యామ్, నర్ర సత్యం, అనిల్, కట్కూరి సుధాకర్, గౌడ్ మల్లేష్, పోలేపాక విజయ్, సుందర్, రాజుకుమార్, శ్రీధర్, సంగినేని శివ, అరుణ్, మహేష్, బబ్బులు, పాపయ్య, ప్రవీణ్, రవి, సిరాబోయిన యాదగిరి, చిన్నా, పడల నర్సింగరావు, చెలకల రాజు, యాదాద్రి, బాలరాజు, గ్లాడ్సన్, మురళి, గుండేటి శ్రీకాంత్, అంకుస్, బిలాల్, మార్గం కిషోర్, గుగులోటు అర్జున్, ఒరుగంటి రంజిత్, మహ్మద్ షరీఫ్, గడ్డమీది సుధాకర్, గుల్లపెల్లి సుధాకర్, కోటేశ్వర్, ఆవుల రమేష్, సుదర్శన్, కొల వేణుగోపాల్, మరోజు రాజు, కొప్పుల అనిల్, సాయి, సాగర్, రాహుల్ నవీన్, రాజు, మురళి కృష్ణ, సుమన్, అఖిల్ ధనుష్, సరోజనమ్మ, ఊర్మిల, శోభ, సౌద్దర్య, బాగ్యా, నాగరాజు, రాధ, లత తదితరులు పాల్గొన్నారు.

**మద్దతు తెలిపిన దివ్యాంగులు..**

వరంగల్ జిల్లా నవతెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం వరంగల్ తూర్పులో రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే నరేందర్ బీఆర్ఎస్ పార్టీకి తమ పూర్తి మద్దతు తెలుపుతు ఏకగ్రీవ తీర్మానం చేసి నన్నపునేని నరేందర్ కు అందించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల అధ్యక్షుడు బండి చక్రపాణి, కోశాధికారి గై సతీష్, ఉపాధ్యక్షులు పాకాల మనోహర్, సహాయ కార్యదర్శి రచ్చ శ్రీధర్, బత్తిని రాజు, మహిళా కార్యదర్శి అడ్లూరి వాణి, సంగీత, ప్రచార కార్యదర్శులు సిరిపురపు రాజేశ్వర్, బిళ్ళ రమేష్, పుష్పాల రమేష్, రాగి, వేణు, దీకొండ సాయి, రామ్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com